RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | బుధవారం, ఏప్రిల్ 29, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 22 | పేజీలు: 8 | వెల : రూ.1



## వర్క్ ఫ్రమ్ హోమ్‌కు డిమాండ్

# పుకార్లతో పానిక్ బయ్యింగ్.. అప్రమత్తమైన తెలంగాణ సర్కార్!



**హైదరాబాద్, ఏప్రిల్ 28 ( వాయిస్ టుడే)**

తెలుగు రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్ కోసం కనిపిస్తున్న క్యూలైన్లు, “నో స్టాక్” బోర్డులు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మొదలైన ఈ ఇంధన సెగ, ఇప్పుడు తెలంగాణ సరిహద్దు జిల్లాల మీదుగా రాష్ట్రవ్యాప్త చర్చకు దారితీసింది. అసలు ఈ పరిస్థితికి కారణం ఇంధన కొరత కాదు, కేవలం “పానిక్ బయ్యింగ్” (భయంతో కొనుగోలు చేయడం), ధరల వ్యత్యాసమేనని విశ్లేషణలు చెబుతున్నాయి.పశ్చిమ బెంగాల్ ఎన్నికల అనంతరం ఇంధన ధరలు భారీగా పెరుగుతాయనే ప్రచారం సోషల్ మీడియాలో జోరందుకుంది. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో

(మిగతా 2వ పేజీలో)



## ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా?

### ఒక్కో విద్యార్థికి రూ.లక్ష వరకు ఖర్చు: సీఎం రేవంత్

హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు స్కూళ్లు ఎందుకు గొప్ప అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సర్కార్ బడిలో ఒక్కో విద్యార్థికి రూ. లక్ష వరకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు స్కూల్లో మాత్రం రూ. 25 వేలే ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50వేలకు పైగా నియామకాలు చేపట్టాం. ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించాం. గతంలో సంతలో సరకులా ప్రశ్నపత్రాలు అమ్మారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది

(మిగతా 2వ పేజీలో)



## ఇవాళ టెన్త్ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 28 ( వాయిస్ టుడే) : తెలంగాణ పదో తరగతి విద్యార్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎస్సీఈఆర్టీ (రాజజు=ు) కార్యాలయంలో విద్యాశాఖ 10వ తరగతి ఫలితాలను అధికారికంగా విడుదల చేయనుంది. . మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు తెలంగాన వ్యాప్తంగా మొత్తం 5,28,000 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 5.17 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా, 10 వేల మందికి పైగా సప్లిమెంటరీ విద్యార్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అధికారిక వెబ్‌సైట్ https://bse.telangana.gov.in/ ఈ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా విడుదల చేయనున్నారు. పరీక్షలు ముగిసిన తక్కువ కాలంలోనే ఆన్సర్ షీట్ల వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన విద్యాశాఖ, విద్యార్థుల పై చదువులకు ఆటంకం కలగకుండా తగిన సమయానికే ఫలితాలను సిద్ధం చేసింది. వాస్తవానికి మే తొలి వారంలో రిజల్ట్స్ విడుదల చేస్తారని ప్రచారం జరగగా.. విద్యార్థుల భవిష్యత్ కోసం త్వరగా మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు విద్యాశాఖ తెలిపింది. బుధవారం మధ్యాహ్నం నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ల ద్వారా అధికారిక వెబ్‌సైట్లలో ఫలితాలను చూసుకోవాలని సూచించారు. ఈ ఏడాది నుంచి తెలంగాన టెన్త్ క్లాస్ ఫలితాలు వాట్సాప్‌లో కూడా తెలుసుకోవచ్చు.

**వాట్సాప్‌లోనే 10వ తరగతి ఫలితాలు చెక్ చేసుకోండి.**

- **ముందుగా 8096958096 ఫోన్ నెంబర్ మీ ఫోన్లో సేవల్ చేసుకోండి.**
- **తరువాత 8096958096కి మీ వాట్సాప్‌లో Hi అని పంపాలి**
- **తర్వాత SSC Results టైప్ చేసి హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేయాలి.**
- **మీ వివరాలు, హాల్ టికెట్ సరిగ్గా ఉన్నట్లయితే వెంటనే స్క్రీన్‌పై ఫలితం కనిపిస్తుంది**




## అమెరికాలో ఏం జరుగుతోంది..

### కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

హైదరాబాద్, ఏప్రిల్ 28, ( వాయిస్ టుడే) : అమెరికాను సుసంపన్నం చేసిందే హెచ్1బీ వీసా.. ఎందుకంటే ఈ వీసా ఆధారంగా చేసుకుని ప్రపంచం నలుమూలల నుంచి ప్రతిభావంతులు అమెరికా గడ్డపై అడుగుపెట్టి.. అక్కడే తమ భవిష్యత్తును నిర్మించుకున్నారు. అంతేకాదు.. దాంతో పాటు అమెరికా ఆర్థికవ్యవస్థను సైతం సుసంపన్నం చేశారు. అందుకే వారిని అమెరికా సైతం అంతేస్థాయిలో గౌరవించింది కూడా. కానీ ఎప్పుడైతే ట్రంప్ అధికారంలోకి వచ్చారో.. అప్పటి నుంచి వారిని వేరు చేసి మాట్లాడడం మొదలు పెట్టారు. వారిని దొంగలుగా, దోపిడీ దారులుగా చిత్రీకరించడం పెరిగిపోయింది.సాక్షాత్తూ అధ్యక్షుడే .. ఎన్నారైలు ఇక్కడకు వచ్చి, తమ అవకాశాలను దోచేస్తున్నారని పదేపదే ప్రకటిస్తుండడంతో.. ఇక ప్రజలు ఊరుకుంటారా..? దీంతో ఇప్పుడు అమెరికాలో తమ కలల సౌధాన్ని నిర్మించుకున్న సగటు ఎన్నారై.. తాము దశాబ్దాల క్రితం చేసింది తప్పా అని అంతర్మథనంలో పడిపోయాడు. ఎందుకంటే అక్కడే ఆస్తులు కొన్నారు. అక్కడే ఉద్యోగాలు చేస్తున్నారు.. అక్కడే పిల్లలు పుట్టి పెరిగి పెద్దవాళ్లై అమెరికా సిటిజన్లుగా మారిపోయారు. ఇప్పుడు వారందరికి మీరు ఇక్కడి వాళ్లు కాదు.. వెళ్లిపోండని అల్టిమేటమిస్తే.. ఎలా ఉంటుంది. మనస్సు చివుక్కు మనదూ..దీంతో ఇప్పుడు అమెరికాలో స్థిరపడిన ఎన్నారైల్లో 40 శాతం మంది తిరిగి వెళ్లిపోతే బాగుంటుందా అన్న ఆలోచనలో పడ్డారు. ఇది సాదారణ విషయం కాదు.. ఎందుకంటే.. ఓ స్థాయికి వెళ్లిన వ్యక్తి... దేశంకోసం జీవితాంతం కష్టపడిన కుటుంబాలు తిరిగి వెళ్లిపోదామని భావించాయంటే.. అది వారిని ఎంతగా మానసికంగా , శారీరకంగా ఇబ్బంది పెట్టాయో అర్థమవుతుంది. వీరు వెళ్లిన తర్వాత మళ్లీ ప్రతిభావంతులను రమ్మని అమెరికా ఆహ్వానించగలదా.. ఆహ్వానించినా వీటన్నింటిని చూసిన యువత.. మళ్లీ అటువైపు చూస్తుందా.. అంటే అమెరికా.. ఇక అమెరికన్లకే పరిమితం కానుంది.దీనర్థం ఇక అమెరికా ప్రతిభావంతులకు ఆహ్వానం పలికే పరిస్థితి ఉండదు.. కేవలం వారు అమెరికన్లు అయితే చాలు అన్న సంకుచిత స్వభావాన్ని వంట పట్టించుకుంటోంది. దీంతో ఇక అక్కడ నూతన ఆవిష్కరణలు తగ్గిపోతాయి. కొత్త కంపెనీల రాక, పెట్టుబడులు నిలిచిపోతాయి. సాదారణ సగటు దేశంగా అమెరికా మారనుందన్న అంశం దీంతో అర్థమవుతోంది.ఓవైపు ఇరాన్ యుద్ధంతో అమెరికా ఆర్థిక వ్యవస్థ .. తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ముఖ్యంగ్గ ఆయుధాలకే లక్షల డాలర్లు ఖర్చుపెడుతోంది. వీటన్నింటికీ ఎవరి దగ్గర వసూలు చేస్తుంది. మళ్లీ సగటు అమెరికన్ దగ్గరే. ఓవైపు ఖర్చులు పెరుగుతున్నాయి. మరోవైపు..ఆర్థికాన్ని పరుగు పెట్టించే ప్రతిభావంతులు దేశం దాటిపోనున్నారు. ఇక అమెరికాకు మంచి రోజులు అన్నవి గతమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మహానగరం



హైదరాబాద్, ఏప్రిల్ 28, ( వాయిస్ టుడే) : హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ‘హెచ్-సిటీ’ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం రూ. 7,042 కోట్ల భారీ బడ్జెట్‌కు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ముఖ్యంగా కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైంది. నల్లగొండ ఎక్స్ రోడ్స్ నుంచి ఓవైసీ జంక్షన్ వరకు చేపట్టిన కీలక ఫ్లైఓవర్ పనులు 90 శాతం పూర్తయ్యాయి. యుద్ధప్రాతిపదికన ఈ పనులు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.హైదరాబాద్ మహా నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ‘హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్’ పేరుతో తెలంగాణ ప్రభుత్వం భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వ హయాంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం కింద మొదలై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులతో పాటు.. ప్రస్తుతం కొత్తగా గుర్తించిన ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ మూడు కార్పొరేషన్ల పరిధిలోని ఇంజినీరింగ్ పనులను

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ నూతన డీజీపీగా సీవి ఆనంద్

హైదరాబాద్ : వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ గా సివి ఆనంద్ నియమితులయ్యారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆనంద్ గతంలో హైదరాబాద్ విజయవాడ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా పనిచేశారు. ప్రస్తుతం హోమ్ సెక్రటరీగా ఉన్న ఆనంద్ ను నూతన డిజిపిగా నియమిస్తూ ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన హైదరాబాద్ సీపీగా, ఏసీపీ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం తెలంగాణ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఎల్లుండి పదవీ విరమణ.చేయనున్నారు. తరువాత అనంద్ రాష్ట్ర పోలీస్ బాస్ గా నూతన బాధ్యతలు చేపడతారు

## మండలస్థాయికి ప్రజావాణి



హైదరాబాద్, ఏప్రిల్ 28, ( వాయిస్ టుడే) : రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని, తద్వారా వేగంగా సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన మరుసటి రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రజావాణి (#Prajavani) విజయవంతంగా అమలవుతోంది.అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలు, అప్లికేషన్లు స్వీకరించి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

బుధవారం, ఏప్రిల్ 29, 2026

# తెలంగాణ సెంటిమెంట్‌పై పోరు

## కవిత ఓటు..ఎవరికి చేటు



హైదరాబాద్, ఏప్రిల్ 28, ( వాయిస్ టుడే) : తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) పేరుతో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగిన ఆవిర్భావ సభలో ఆమె పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి, రానున్న రాజకీయాల్లో తాను స్వతంత్ర శక్తిగా ఎదగనున్నట్లు సంకేతాలిచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. ఈ క్రమంలో కవిత పెట్టిన పార్టీ ఎవరిని దెబ్బతీస్తుంది అన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది.కవిత తన పార్టీకి 'టీఆర్ఎస్' అని పేరు పెట్టడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. ఒకప్పుడు కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ పార్టీ 'టీఆర్ఎస్' (తెలంగాణ రాష్ట్ర సమితి) పేరును బీఆర్ఎస్‌గా మార్చుకున్న తర్వాత ఏర్పడిన సెంటిమెంట్ శూన్యాన్ని భర్తీ చేసేందుకు కవిత ఈ వ్యూహాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. 'బీఆర్ఎస్ తన ఆత్మను కోల్పోయింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు పాత తరం ఉద్యమకారులను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం బీఆర్ఎస్‌కు అతిపెద్ద ముప్పుగా మారనుందని, పార్టీ ఓటు బ్యాంకును, ముఖ్యంగా కేడర్‌ను కవిత వైపు మళ్లించే అవకాశం ఉందని స్పష్టమవుతోందికవిత తన తొలి ప్రసంగంలో కాంగ్రెస్, బీజేపీలను పక్కనబెట్టి, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వాన్ని టార్గెట్ చేయడం గమనార్హం. 'కేసీఆర్ ఇప్పుడు మారు మనిషి అయ్యారు, గుంట నక్కల చేతిలో బందీ అయ్యారు' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు కుటుంబ కలహాల తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఆస్తుల పంపకాల విషయంలో తలెత్తిన విభేదాలే ఈ పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలను, కేటీఆర్, హరీష్‌రావుల ఆధిపత్యాన్ని వ్యతిరేకించే శ్రేణులను తనవైపు తిప్పుకోవడమే కవిత ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.రాష్ట్రంలో తనదైన ముద్ర ఉన్న కవిత, క్షేత్రస్థాయిలో ప్రజలను ప్రభావితం చేయగల సామర్థ్యం కలిగి ఉన్నారు. కేసీఆర్ ఇటీవల మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ కార్డును తెరపైకి తెచ్చినప్పటికీ, కవిత అదే సెంటిమెంట్‌ను 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరుతో వాడుకోవడం బీఆర్ఎస్‌కు పెద్ద ఇబ్బందిగా మారింది. ఒకప్పుడు షర్మిల రాజకీయ ప్రవేశం జరిగినప్పటికీ ఆమెకు లభించిన స్పందన కంటే, కవితకున్న సామాజిక గుర్తింపు మరియు తెలంగాణ ఉద్యమకారులతో ఉన్న అనుబంధం కారణంగా, బీఆర్ఎస్ ఓటు బ్యాంకును ఆమె చీల్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కవిత ఎత్తుగడలు కేసీఆర్ కుటుంబంలోనే కాకుండా, పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.కేసీఆర్ ఇటీవల జీవన్‌రెడ్డి చేరిక సభలో తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. కొత్త ఎత్తులు పనిచేయకపోవడంతో పాత సెంటిమెంటును రగిలించే యత్నం చేశాడు. ఇప్పుడు కవిత కూడా తెలంగాణ సెంటిమెంటును పండిచంఆలనుకుంటుంది. దీంతో బీఆర్ఎస్‌కు ఇది ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. కవితకు తెలంగాణలో మంచి పట్టు ఉంది. ప్రజలను ప్రభావితం చేయగలదు. దీంతో కవిత పార్టీతో ముప్పు ఎదుర్కొనేది బీఆర్ఎస్ పార్టీనే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అనుకున్నంతా ఈజీ కాదు...**

ఒక రాజకీయ పార్టీని నడపాలంటే ఒకప్పుడు ఆర్థిక వనరులు అంతగా ఉండాల్సిన అవసరం ఉండదు కాదు. ఎందుకంటే కార్యకర్తలు పార్టీకి పని చేయడాన్ని ఒక గౌరవంగా భావించేవారు. రాజకీయ నాయకులు కూడా ఇప్పటి మాదిరిగా లేరు కాబట్టి.. అప్పుడు అంతగా ఖర్చు ఉండేది కాదు. పైగా దోచుకోవడం, దాచుకోవడం అనే సిద్ధాంతాన్ని నేతలు పాటించేవారు కాదు. దీనివల్ల రాజకీయాలు అంత ఖరీదుగా ఉండేవి కాదు.. మీడియా కూడా న్యూట్రల్ గా ఉండేది. అందువల్ల నాటి రోజుల్లో రాజకీయ పార్టీని నిర్వహించడానికి నేతలకు భారీగా డబ్బు అవసరం పడేది కాదు.ఇప్పటి రోజులు వేరు. ప్రతిదీ ఖరీదుగా మారిపోయింది. పార్టీ కార్యాలయాన్ని నిర్వహించాలి. జిల్లాలో కార్యాలయాలను నిర్వహించాలి. విలేకరుల సమావేశం పెడితే కవర్లు ఇవ్వాలి. సోషల్ మీడియాను రన్ చేయాలి. ప్రత్యర్థి పార్టీల నేతల మీద నిత్యం బురద చల్లుతూనే ఉండాలి. లీగల్ టీం బలోపేతంగా ఉండాలి. అన్నింటికీ మించి దండిగా సంపాదించుకోవాలి. తరాలు తిని కూర్చున్నా కూడా తగ్గని ఆస్తులను వెనకేసుకోవాలి. ఇదంతా జరగాలంటే దోపిడీ చేయాలి. దుర్మార్గాలకు పాల్పడాలి. అక్రమాలకు శ్రీకారం చుట్టాలి. అందువల్లే రాజకీయ నాయకులు అంటే ప్రజల్లో చులకన భావం.. మేధావుల్లో హేయమైన భావం.తెలంగాణ రాష్ట్రంలో మరో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు అయింది. ఈ పార్టీని ఏర్పాటు చేసింది తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత. తన పార్టీ పేరును ఆమె టిఆర్ఎస్ గా ప్రకటించారు. వాస్తవానికి ఒక మహిళ రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం మన దేశంలో కొత్తగాక పోయినప్పటికీ.. మఘలో పుట్టి పుబలో మునిగిపోయిన మాదిరిగా కాకుండా.. రాజకీయ పార్టీ సుదీర్ఘకాలం పనిచేయాలంటే కచ్చితంగా ఆర్థిక వనరులు ఉండాల్సిందే. కవిత పార్టీ ఏర్పాటు చేశారు కాబట్టి ఆమె దానిని కొనసాగించగలుగుతారా.. ఆమె దగ్గర ఉన్న ఆర్థిక స్థాయి ఎంత.. తెర వెనుక ఏవైనా భారీ అండదండలు ఉన్నాయా.. అనే ప్రశ్నలు ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా వ్యక్తం అవుతున్నాయి.రాజకీయ పార్టీని ఏర్పాటుచేసిన కవిత ఆర్థిక పరిస్థితిని ఒకసారి పరిశీలిస్తే.. 2021లో ఎమ్మెల్సీ ఎలక్షన్ అఫిడవిట్ లో ఆమె తన పేరు మీద 39.79 కోట్ల ఆస్తులు ఉన్నాయని ప్రకటించారు. 21.62 కోట్ల అప్పులు ఉన్నాయని వెల్లడించారు. 1.9 కిలోల బంగారం, 11.2 కిలోల వెండి ఉన్నట్టు వెల్లడించారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో 6.19 కోట్ల ఆస్తులు.. 2019 ఎన్నికల్లో 17.9 3 కోట్ల ఆస్తులు.. 2020లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో 27.64 కోట్ల ఆస్తులు ఉన్నట్టు కవిత వెల్లడించారు. అయితే ఈ స్థాయి ఆస్తులతో రాజకీయ పార్టీని ఎలా నడుపుతారని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఆమె పార్టీలో ఆర్థికంగా బలంగా ఉన్న నాయకులు కనిపించడం లేదు. ఆమె చెప్పినట్టుగా గొప్ప గొప్ప నాయకులు పార్టీలో చేరలేదు. ఇప్పటికైతే పార్టీలో పెట్టుబడి పెట్టాల్సింది.. నిర్వహణ ఖర్చు చూసుకోవాల్సింది మొత్తం కవితనే. పైగా ఆర్థికంగా కవిత బలంగానే ఉన్నప్పటికీ.. అధికార పార్టీని.. ప్రతిపక్ష పార్టీని ఆమె ఏక కాలంలో విమర్శిస్తున్నారు. అలాంటప్పుడు ఆమెకు ఆర్థికంగా సహాయం చేయడానికి ఎవరు ముందుకు వస్తారు.. ఒకవేళ వచ్చినా ప్రభుత్వం ఒత్తిడికి వారు తట్టుకుంటారా.. ప్రతిపక్షం దూకుడు ముందు నిలబడతారా.. వీటిని సమర్థవంతంగా ఎదుర్కొంటేనే కవితకు, ఆమె రాజకీయ పార్టీకి మనగడం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు."పార్టీ ఆవిర్భావ సభను అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వంటకాలు మొత్తం కార్యకర్తలకు వడ్డించారు. కార్యకర్తలు కూడా భారీగానే వచ్చారు. జన సమీకరణ అనుకున్న దానికంటే ఎక్కువగానే చేశారు. పత్రికలలో భారీగా ప్రకటనలు ఇచ్చారు. ఇవన్నీ చూస్తుంటే కవిత అంత ఈజీగా లేరు. పైగా తను కేసీఆర్ కుమార్తె. అలాంటప్పుడు ఆమె తన పార్టీని గట్టిగానే నిర్వహిస్తారు. కెసిఆర్ కూడా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. చివరికి పార్టీని బలోపేతం చేసుకున్నారు. కవిత కూడా అలానే ఉంటుందేమో. ఎందుకంటే తను మాట్లాడుతున్న ప్రతి మాటలో కూడా స్పష్టత కనిపించింది. ధిక్కార స్వభావం వినిపించింది. అలాంటప్పుడు కవిత కచ్చితంగా పార్టీని బలోపేతం చేసుకుంటుందని నమ్మకం కనిపిస్తోందని" విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# లండన్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**గులాబీ జెండా - కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష**

**బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు ఎన్నారైలు**

**::: ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు అనిల్ కూర్మాచలం నవీన్ రెడ్డి**



బీఆర్ఎస్ పార్టీ 26వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా లండన్ లో ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి గులాబీ జెండా పండుగ నిర్వహించి, అమరవీరులకు, జయశంకర్ సర్ ని స్మరించుకొని నివాళుర్పించి, ఎన్నారైలంతా జై తెలంగాణ.. జై బీఆర్ఎస్.. జై కేసీఆర్.. జై జై కేసీఆర్ నినాదాలతో మార్మోగించారు. అనంతరం కేక్ కట్ చేసి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. యూకే లోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎందరో తెలంగాణ ఎన్నారైలు, ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారీగా తెలంగాణ ఎన్నారైలు పార్టీలో చేరినట్టు సంయుక్త కార్యదర్శి నవీన్ మాదిరెడ్డి తెలిపారు. కేసీఆర్ – కేటీఆర్ గార్ల నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతో పార్టీలో చేరుతున్నామని, అలాగే తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ గారి నాయకత్వమే శ్రీరామ రక్షా అని భావిస్తున్నట్టు ఎన్నారైలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా క్షేత్రస్థాయిలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి , పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కెసిఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్షా అని ఎన్నారై బీఆర్ఎస్ యూకే కమ్యూనిటీ అఫైర్స్ చైర్ పర్సన్ రమేష్ ఎసెంపల్లి తెలిపారు. నాటి ఉద్యమం నుండి నేటి వరకు లండన్ నుండి ప్రత్యేక కార్యాచరణతో అనుక్షణం పార్టీ వెంట ఉన్నామని, అవకాశం కల్పించిన కేసీఆర్ గారికి, కేటీఆర్ గారికి ఇతర పార్టీ పెద్దలకు కార్యదర్శి సురేష్ గోపతి కృతజ్ఞతలు తెలిపారు.

26 సంవత్సరాల గులాబీ పండగ వేళ అన్ని సందర్భాల్లో పార్టీ వెంట ఉన్న ప్రతీ కార్యకర్తలకు, అలాగే లండన్ లో మమ్మల్ని ప్రోత్సహించి నడిపించిన ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం గారికి, ప్రతీ ఎన్నారై బీఆర్ఎస్ బాధ్యులకు సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ కటికనేని కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిని చేసే వరకు అలుపెరగకుండా పోరాటం చేస్తామని కార్యదర్శి అబ్దుల్ జాఫర్ తెలిపారు. రాబోయే తరాలకు బీఆర్ఎస్ పార్టీ చరిత్రను, కేసీఆర్ గారి పోరాటాన్ని తెలియజేసేలా కృషి చేస్తామని, యువతరమంతా కేసీఆర్ – కేటీఆర్ గార్ల నాయకత్వాన్ని కోరుకుంటుందని, పార్టీ బలపర్చడానికి ఎన్నారై బీఆర్ఎస్ యూకే యువజన విభాగం ప్రత్యేకంగా కృషి చేస్తుందని సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖుదూస్ తెలిపారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారి నాయకత్వమే శ్రీరామ రక్షా, తెలంగాణ ప్రజల కోసం పని చేసేది, అన్ని సందర్భాల్లో తెలంగాణ ప్రజల పక్షాన నిలిచింది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, బీఆర్ఎస్ పార్టీని కెసిఆర్ గారి నాయకత్వాన్ని నమ్మిన ప్రజలకు మేలే జరిగిందని కాబట్టి మనమంతా కేసీఆర్ గారి వెంటే ఉండాలని, ఎన్నారైలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని ఏన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం తెలిపారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్‌కు డిమాండ్



హైదరాబాద్, ఏప్రిల్ 28, ( వాయిస్ టుడే) : పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ దేశాలతో పాటు భారత్‌లోనూ చమురు, గ్యాస్ సరఫరాలో కొరత ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చమురు కంపెనీలు పెట్రోల్ బంకులకు సరఫరా చేసే పెట్రోల్, డీజిల్ నిబంధనలు మార్చడంతో చాలా రాష్ట్రాల్లో ఇబ్బందులు మొదలయ్యాయి. ఏపీతోపాటు తెలంగాణ రాజధాని హైదరాబాద్ లోనూ పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా వేదిస్తోంది. బంకుల వద్ద వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం గంటల తరబడి బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్ర మవుతున్న నేపథ్యంలో వర్క్ ఫ్రమ్ హోం డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది.గతంలో కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించింది. ఈ సమయంలో ఉద్యోగులకు కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ కొరత నేపథ్యంలో రవాణా వ్యవస్థ స్తంభించి పోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు వర్క్ ఫ్రమ్ హోం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది.పెట్రోల్, డీజిల్ కొరతతో పాటు ఎండలు కూడా మండిపోతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9గంటల తరువాత బయటకు వచ్చేందుకు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు కోరుతున్నారు.పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రమైతే దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించేందుకు కేంద్రం మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే, లాక్ డౌన్ కంటే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇస్తే ఎంతో ఉపయోగం ఉంటుందని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు. వర్క్ ఫ్రమ్ హోం విధానం వల్ల పెట్రోల్, డీజిల్ కొరతతో ఎదురవుతున్న ఇబ్బందుల నుంచి బయటపడంతోపాటు ఎండల నుంచి రక్షణ పొందొచ్చని, మరోవైపు ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టొచ్చని, పొల్యూషన్ తగ్గుతుందని పలువురు నెటిజన్లు సూచిస్తున్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

# ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా?



విద్యార్థులు ఉన్నారు. 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ.25వేల వరకు ఖర్చవుతుంటే, ప్రభుత్వ బడుల్లో రూ. లక్ష వరకు ఖర్చవుతోంది. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలి. గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైంది. విద్యాశాఖను ప్రక్షాళన చేసి ప్రభుత్వం అండగా ఉంది. విద్యకు ప్రాధాన్యం ఇచ్చి విద్యాశాఖకు రూ.21,650 కోట్లు కేటాయించాం అని సీఎం వివరించారు

# పుకార్లతో పానిక్ బయ్యింగ్..

# అప్రమత్తమైన తెలంగాణ సర్కార్!

కొన్ని బంకులు మూతపడటంతో, తెలంగాణలోని ఖమ్మం, కొత్తగూడెం, వికారాబాద్, జోగులాంబ గద్వాల్ వంటి జిల్లాల ప్రజలు ఒక్కసారిగా బంకులకు పోటెత్తారు. "రేపు ధర పెరుగుతుంది.. ఇప్పుడే ఫుల్ ట్యాంక్ చేయించుకుందాం" అనే ఆందోళనతో అవసరం లేకున్నా వాహనదారులు ఎగబడటంతో రిటైల్ అవుట్‌లెట్ల వద్ద కృత్రిమ కొరత ఏర్పడింది.

**మరో ముఖ్య కారణం ఇంధన ధరల మధ్య ఉన్న భారీ వ్యత్యాసం.**

**రిటైల్ బంకుల్లో ధర: సుమారు రూ. 95 (లీటరుకు)**

**పారిశ్రామిక** (I&C) **ధర: సుమారు రూ. 150 (లీటరుకు)**

ఈ రూ. 55 వ్యత్యాసం కారణంగా భారీ పరిశ్రమలు, రవాణా సంస్థలు తమ వాహనాలను రిటైల్ బంకుల వైపు మళ్లిస్తున్నాయి. దీనివల్ల సాధారణ వినియోగదారుల కోసం కేటాయించిన ఇంధనం త్వరగా నిండుకుంటోంది. దీనిని అరికట్టేందుకు ×ఁజ డీజిల్‌పై ఉన్న 27% వ్యాట్ (వాూ)ను తాత్కాలికంగా తగ్గించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.పరిస్థితిని గమనించిన తెలంగాణ పౌర సరఫరాల శాఖ (ం+ జజూ) అధికారులు రంగంలోకి దిగారు. ఇటీవల నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని రిటైల్ అవుట్‌లెట్లలో స్టాక్ కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా వరి సేకరణ, వ్యవసాయ పనులకు ఇంధన అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సరిహద్దు జిల్లాల డీసీఎస్ఓలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలకు ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కేవలం పుకార్లను నమ్మి పానిక్ బయ్యింగ్‌కు పాల్పడకుండా ఉంటే, పరిస్థితి త్వరలోనే సాధారణ స్థితికి చేరుకుంటుంది.

# ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మహానగరం



వేగవంతం చేసేందుకు ముగ్గురు కమిషనర్లు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రతివారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు.ఈ భారీ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం మొత్తం రూ. 7,042 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఇందులో సింహభాగం.. అంటే సుమారు రూ. 5,942 కోట్లను హెచ్-సిటీ పనులకే కేటాయించింది. ప్రధానంగా జూబ్లీహిల్స్ ప్రాంతంలోని కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి రూ. 1,090 కోట్లతో చేపట్టిన పనులను రెండు ప్యాకేజీలుగా విభజించారు. మొదటి ప్యాకేజీలో రూ. 580 కోట్లతో కేబీఆర్ ఎంట్రెన్స్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వంటి కీలక జంక్షన్లలో రెండు స్టీల్ బ్రిడ్జిలు, మూడు అండర్ పాసులను నిర్మించనున్నారు. రెండో ప్యాకేజీలో రూ. 510 కోట్లతో ఫిల్మ్ నగర్, రోడ్డు నంబర్ 45 జంక్షన్ల వద్ద మరో నాలుగు స్టీల్ బ్రిడ్జిలు, నాలుగు అండర్ పాసులు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ట్రాఫిక్ మళ్లింపులు కూడా చేపట్టారు. మరోవైపు దక్షిణ హైదరాబాద్ ప్రజలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న నల్లగొండ ఎక్స్ రోడ్స్--సైదాబాద్--ఐఎస్ సదన్ --ఓవైసీ జంక్షన్ కారిడార్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. సుమారు 2,530 మీటర్ల పొడవుతో నిర్మిస్తున్న ఈ ప్రధాన ఫ్లైఓవర్‌ను రూ. 620 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. సైదాబాద్ నుంచి ధోబీఘాట్ జంక్షన్ వరకు ఉన్న కీలక ప్రాంతాల్లో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే పాతబస్తీ, కొత్త నగరం మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. గడువులోగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటమే లక్ష్యంగా, నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మార్చేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది.

# మండలస్థాయికి ప్రజావాణి

వేగవంతంగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నారు. జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి వారం ప్రజావాణి ద్వారా ఫిర్యాదుల స్వీకరణను నిర్వహిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సీఎస్ కె. రామకృష్ణారావుతో పాటు సీఎంవో అధికారులను ఆదేశించారు.వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించాలని చెప్పారు. తరువాత దశలో మండలస్థాయికి ప్రజావాణిని విస్తరించాలని యోచిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించడంతో పాటు పరిష్కార పురోగతిని ఆ వ్యక్తులకు తెలియజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, తద్వారా అప్లికేషన్ పరిష్కారంలో ఆలస్యం జరగకూడదని చెప్పారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని, అప్పుడే ప్రభుత్వం నమ్మకం మరింత పెరుగుతుందన్నారు.ప్రజావాణి ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలన్నారు. ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని సీఎస్, ఉన్నతాధికారుల్ని ఆయన ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని అధికారులకు ఆయన సూచించారు.ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిరంతరం సమీక్షలు నిర్వహించాలన్నారు. పెండింగ్ ఫిర్యాదులపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా చేయాలని సూచించారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే తక్కువ సమయంలోనే పలు సమస్యలు పరిష్కరించే వీలుంటుందని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# చింతల్ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాక సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ సర్కిల్ పరిధిలో గల చింతల్, రంగారెడ్డి నగర్, రోడా మేస్త్రి నగర్, మరియు జగద్గిరిగుట్ట, గిరి నగర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం ఆదర్శ్ నగర్ లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు,ఈ సమావేశానికి స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలో ముఖ్యమైన రేషన్ కార్డులు, మరియు పేదలకు సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, మరియు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వృద్ధాప్య పెన్షన్ల తో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, అదేవిధంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వాన్ని మరింత బలపరచాలని తెలియజేశారు..



అదేవిధంగా రాబోవు గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని డివిజన్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు బలంగా పనిచేసే వారికి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం దక్కుతుందని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు, అదేవిధంగా పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చిన మిగతా సభ్యులందరూ ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జై రామ్, కృష్ణ గౌడ్, జహంగీర్, మోటి శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట రమణ, రమేష్ మంజుల్కర్, కాజా బాయ్, షాకీర్, రమణారెడ్డి, మధుసూదన్, బండారి నారాయణ, మల్లం శీను, బలరాం, తోకల శీను, వరమ్మ,శ్రావణ్, పద్మ, లావణ్య, శ్యామల అఖిల్, శ్రీకాంత్ గౌడ్, సలీం, రెహమాన్ ,చోటు, రాకేష్, అరుణ్, చింతల్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..



## జూలైలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బాణాల అజయ్ కుమార్.**

**మైసూరు మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్‌తో డా.ర్యాగ అరుణ్ కుమార్ చర్చలు**


హైదరాబాద్ : ఏప్రిల్ 28; జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. ర్యాగ అరుణ్ కుమార్ నాయకత్వంలో బీసీల సమస్యలపై మైసూర్ లోని పార్లమెంట్ సభ్యులు కార్యాలయం నందు మైసూరు మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్ తో రెండు రోజుల క్రితం చర్చలు జరపడం జరిగిందనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మైసూరు మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్ బీసీలకు రాజ్యాధికారంలో జనాభా ప్రకారం వాటాగా జరిగే పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు.బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందని న్యాయం చేకూర్చడానికి జూలైలో ఢిల్లీలో జరిగే అఖిల భారత ఓబీసీ మహాసభకు హాజరవుతానని యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్ హామీ ఇచ్చారు. అదేవిధంగా అరుణ్ కుమార్ నేతృత్వం లో మహిళల కోసం బీసీ సంక్షేమ సంఘం చేస్తున్న పోరాటాలకు ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి వెయ్యి కుట్టు మిషన్లను మహిళలకు అందజేస్తున్నారనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీలో జరిగే మహాసభకు డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ నేతృత్వంలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వేలాది మంది బిసి నేతలు తరలివస్తున్నట్టు బాణాల అజయ్ కుమార్ తెలిపారు.

## గొర్రెల కాపరుల కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ( వాయిస్ టుడే ప్రతినిధి ):- కుక్కల దాడిలో మరణించిన గొర్రెలను సందర్శించి..గొర్రెల కాపరుల కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మోట కొండూరు మండల కేంద్రం సమీపంలోని కంకల బీరయ్య యొక్క గొర్రె పిల్లల పై,కుక్కలు దాడి చేయడంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ..అదేవిధంగా ఆరెగూడెం కు సంబంధించిన మారబోయిన జాంగిర్ యొక్క 14 గొర్రెలను కుక్కలు దాడి చేయడంతో మృతి చెందాయని తెలుసుకొని వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## డాక్టరేట్ సాధించిన రైతు కూలీ బిడ్డ రామగిరి శేఖర్



నాచారం (వాయిస్ టుడే): మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలోని రైతు కూలీ కుటుంబానికి చెందిన రామగిరి లింగయ్య - రత్న ల పెద్దకొడుకు శేఖర్ తల్లితండ్రుల కష్టాన్ని చూసి చలించి ఉన్నత చదువులకోసం సారంగపల్లి ఊరు నుంచి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేరుకొని బిజినెస్ మేనేజ్మెంట్లో పీఎచ్డి సీటుని సాధించి, ప్రొఫెసర్ డా.ఆర్.వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో ది రోల్ ఆఫ్ కన్స్యూమర్ డ్యూరబుల్ ఫైనాన్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ రిటైల్ ఇన్ హైదరాబాద్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా డా. రామగిరి శేఖర్ కు పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. 100 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీలో పీఎచ్డి పరిశోధన పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో సంతోషకరమని శేఖర్ తెలిపారు. పీఎచ్డి పరిశోధనలో మార్గదర్శకులు ప్రొఫెసర్ డా.ఆర్.వెంకటేశ్వర్లు ప్రోత్సహించి పరిశోధన దిగ్విజయంగా పూర్తి చేయటానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలో ప్రగతి నగర్ లో స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు(గ్యాస్ చిన్న) సురేఖ సురేందర్ స్వగృహంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో బోనగిరి పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సురేందర్ కుటుంబం కూడా భగవంతుని ఆశీస్సులతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పట్టణ సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్ మహాలక్ష్మి ధర్మశాల చైర్మన్ మంచు కంటి కృష్ణమూర్తి, కల్యా నాగరాజు దాసరి మధు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్లో బారులు తీరిన వాహనదారులు



నాచారం (వాయిస్ టుడే): పెట్రోల్ కొరత ఏర్పడి రానున్న రోజుల్లో బంక్లు మూతపడతాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో వాహనదారులంతా ఒక్కసారిగా పెట్రోల్ బంక్ల దారి పట్టారు. మంగళవారం ఉదయం నుంచి తార్నాక, లాలాపేట, ఓయూ రోడ్డులోని పలు పెట్రోల్ బంక్ల వద్ద వందల సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. వాహనదారులు ఫుల్ ట్యాంక్ పెట్రోల్ పోయించుకునేందుకు పోటీ పడ్డారు. ద్విచక్ర వాహనాలు, క్యాబ్లు, ఆటోలు, కార్లు క్యూ లైన్ కట్టడంతో ఓయూ ఆడిక్మెట్ రోడ్డులో ట్రాఫిక్ జాం నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు బంక్ వద్దకు చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేయడానికి కష్టపడాల్సి వచ్చింది.

**వందతులను నమ్మొద్దు..**

తార్నాకలోని పెట్రోల్ బంక్ల వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి ప్రవీన్ కుమార్ వాహనదారులతో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వందతులను నమ్మవద్దని సూచించారు. ఎండాకాలం ఎండలు మండిపోతున్నాయి..ఈ క్రమంలో పెట్రోల్ ఫుల్ ట్యాంక్ చేసుకుని, డబ్బాల్లో, క్యాన్లలో పెట్రోల్ నిలువ చేసుకుని ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దనీ అవగాహన కల్పించారు. ఎవరికి ఎంత అవసరమో అంతే మోతాదులో పెట్రోల్, డీజిల్ పోసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నేతికార్ మహేశ్ తదితరులున్నారు.



## ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయ కులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్య కర్తలు జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.



## కళాకారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

**ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ప్రీతం**

**కళాకారుల కోరిక న్యాయబద్ధమైనది**

**బాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న**

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(వాయిస్ టుడే): ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘము రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నగరి ప్రితం మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కార మార్గాన్ని చూపే ప్రయత్నం చేస్తానని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహదారులు దరువు అంజన్న మాట్లాడుతూ ఉద్యమ కళాకారుల ఆవేదన న్యాయబద్ధమైనదని ప్రజా ప్రభుత్వం వారి కోరికను తప్పక తీరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ అనువోజ్ వెంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్, ఉపాధ్యక్షులు జువాజి ప్రవీణ్ మరియు పేరాల యాదగిరి, కోంద్ర కుమార్,సలీం, నర్మదా, పెద్దపల్లి పుష్ప, పరకాల రమ శారద రాజేశ్వరి, పిన్నింటి దాసు.



## ఆటోమొబైల్ బైక్ దొంగను అరెస్ట్ చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(వాయిస్ టుడే)బీ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ దొంగతన కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సారోలు వెంకటేష్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి మొత్తం 3 రెండు చక్రాల వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు రాత్రి మరియు మధ్యాహ్న సమయంలో ఇళ్ల ముందు, వైన్ షాపుల వద్ద పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తుండేవాడు. ఇతడు పాత నేరస్థుడు. గతంలో కూడా మాదాపూర్, గచ్చిబౌలి, జీడిమెట్ల, కూకట్పల్లి ప్రాంతాల్లో ఇలాంటి కేసుల్లో అరెస్ట్ అయిన వ్యక్తి.

నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానానికి హాజరుపరచగా, జ్యుడీషియల్ కస్టడీకి పంపించబడింది.ఈ కేసును త్వరితగతిన ఛేదించిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర రెడ్డి మరియు క్రైమ్ స్టాఫ్‌ను ఖుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి , ఏసీపీ బాలగంగి రెడ్డి అభినందించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన శివప్రసాద్‌కు అండగా బికేఆర్ ఫౌండేషన్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(వాయిస్ టుడే): అమలాపురం ప్రాంతానికి చెందిన యు శివరామ ప్రసాద్ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగి గాయాల పాలవడం జరిగింది రోజు టాపి మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించే శివప్రసాద్ కు బికేఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది గాయాల పాలైన శివప్రసాద్ కు సీఎంఆర్ హాస్పిటల్‌లో తన బి కే ఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య చికిత్సలు అందించడం జరుగుతుంది. బి కే ఆర్ టీం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ వారి మిత్రబృందం వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది వారిని అధైర్య పడవద్దని మీకు బి కేర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.

# కళలతోనే సామాజిక చైతన్యం

## సుద్దాల అశోక్ తేజ...



సికింద్రాబాద్, ఏప్రిల్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): చిన్నపిల్లల్లో సామాజిక చైతన్యం రేకెత్తించాల్సిన బాధ్యత కళాకారులలో ఉన్నదని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. అనేకమంది నృత్య గురువులు కూచిపూడి, భరతనాట్యం, సంగీతం, అభినయం నేర్పిస్తున్నవారు పేద పిల్లలకు సేవా భావంతో నేర్పిస్తున్నవారు ఉన్నారన్నారు. అలాంటి గురువులందరికి కళాధాతృత్వం తో పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాలోత్సవం ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా రెండు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సాంస్కృతికి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా సుద్దాల అశోక్ తేజ పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉన్న పేదరికం దోపిడీ కులమత విద్వేషాలు మూఢనమ్మకాలపై ప్రజలు ప్రశ్నించవద్దు అనేటువంటి దౌర్జన్యం వల్ల, నలిగిపోతున్న సమాజానికి దారి చూపుతూ సమాజ శ్రేయస్సు కోసం ప్రశ్నించడం నేర్పించే ఉదాత్తమైన కార్యక్రమం బాలోత్సవం చేపడుతుందని కళాకారులందరి నుంచి బాలోత్సవం కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల మనస్తత్వం చిన్నది పిల్లలకు చిన్నప్పుడు ఏం నేర్పిస్తే అదే నేర్చుకుంటారు పసితనంలోనే సమాజాన్ని పరిచయం చేయాల్సిన అవసరం ఉండదు పేదరికం దోపిడీ మూఢనమ్మకాలపై అవగాహన శాస్త్ర దృక్పథం పై స్థానంలోనే నేర్పించాల్సిన అవసరం ఉన్నదని ఇవన్నీ నటన రూపంలో అభినయ రూపంలో సంగీతం రూపంలో వాళ్లను చైతన్యం చేయగలగాలి సమాజం పట్ల అద్భుతమైన అవగాహన ఇవ్వగలగాలి అప్పుడే కళాకారుల సేవ సమాజానికి అందిస్తున్నట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బాలోత్సవం సాంస్కృతిక విభాగం కన్వీనర్ సుజావతి అధ్యక్షత వహిస్తూ తెలంగాణ ఆధ్వర్యంలో పిల్లల చైతన్యం కోసం బాలోత్సవాలు సాంస్కృతిక ఉత్సవాలు, చదువులోనూ రాణించలనే ప్రోత్సహించడానికి మంచి మార్కులతో పాసైన 7, నుండి 10 వ తరగతి విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు, ఆటల పోటీలు, కథలు వ్యాసరచనలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నృత్య గురువులు ఇందిరా పరాశరం, రమణి సిద్ధి మాట్లాడుతూ తెలంగాణ బాలోత్సవం ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా కళాకారులకు గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు ఇ.మమత, ఆఫీస్ కార్యదర్శి బ్రాహ్మణి, కమిటీ సభ్యులు మహేష్ దొరికే తదితరులు పాల్గొన్నారు.



## మూసివేయబడిన రేషన్ షాపులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టండి

### మేడ్చల్ కలెక్టర్‌ను కోరిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

(వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు రేషన్ షాపులను మూసివేయబడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మూసివేయబడిన రేషన్ షాపులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరిని మంగళవారం పరమేశ్వర్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. పౌర సరఫరాల శాఖ ఉప్పల్ సర్కిల్-××‌ పరిధిలో ఉన్న పలు రేషన్ దుకాణాలు పని చేయకపోవడంతో వేలాది రేషన్ కార్డు లబ్ధిదారులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యంగా పేదలు, రోజువారీ కూలీలు, వృద్ధులు, వికలాంగులు వంటి ఆర్థికంగా బలహీన వర్గాలపై రేషన్ షాపుల మూసివేత తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. రేషన్ షాపులు మూసివేయబడడంతో లబ్ధిదారులు అవసరమైన నిత్యావసర సరుకులు పొందడానికి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఫలితంగా ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ పరిస్థితి ప్రజల ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాన్ని కూడా దెబ్బతీస్తోందన్నారు. అందువల్ల ప్రజల ప్రయోజనార్థం వెంటనే చర్యలు తీసుకుని, మూసివేయబడిన రేషన్ షాపులను తిరిగి ప్రారంభించాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి పూజారి హనుమంత్ పాల్గొన్నారు.



## ఓయూలో పూలే - అంబేడ్కర్ జయంతి వేడుకలు

### బహుజన ఐక్యతపై పిలుపు...

సికింద్రాబాద్, ఏప్రిల్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో పూలే--అంబేద్కర్ మహనీయుల జయంతోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బహుజన ఐక్యతే రాజ్యాధికారానికి మార్గమని వక్తలు పిలుపునిచ్చారు. వెనుకబడిన కులాల సమాఖ్య, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం, దళిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్, 42% బీసీ రిజర్వేషన్ పోరాట సమితి, ఏఐఓబీసీఎస్ఎఫ్, సబ్బండ శక్తి, పీడీఎస్యూజార్జిరెడ్డి, బీసీ జేఏసీ, తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సభకు బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. చెన్న రాములు అధ్యక్షత వహించగా, డా. అవ్వారు వేణుకుమార్ స్వాగతం పలికారు. డీబీఎస్ఏ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జంగిలి దర్శన్ సభ లక్ష్యాలను వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీఐఎఫ్ చైర్మన్ టీ. చిరంజీవులు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఏకమైతేనే రాజ్యాధికార సాధ్యమని అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథి మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ, బహుజన ఐక్యత సమాజ మార్పుకు కీలకమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ రాం షెఫర్డ్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను అర్థం చేసుకుంటేనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమని తెలిపారు. డిబిఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు డా. నలిగంటి శరత్ చమార్ బహుజన సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థి సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్, డివిజన్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు.**

– సికింద్రాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి





# హైదరాబాద్‌లో కాంగ్రెస్ సేవాదళ్ “సమర్థ్” శిక్షణా శిబిరం ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 28: వాయిస్ టుడే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో “సమర్థ్” పేరిట 6 రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ శిబిరం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు కలిపి సుమారు 350 మందికి శిక్షణ అందిస్తున్నారు. సేవాదళ్ కార్యకర్తలకు క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాలు, ప్రజాసేవ భావన వంటి అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. కాంగ్రెస్ సేవాదళ్ చరిత్రను ప్రస్తావిస్తూ నాయకులు మాట్లాడుతూ, 1923లో మహాత్మా గాంధీజీ ఆలోచనలతో డా. ఎన్.ఎస్. హార్డికర్ సారథ్యంలో ఈ సంస్థ ప్రారంభమైందని తెలిపారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మొదటి అధ్యక్షుడిగా సేవాదళ్‌ను దేశవ్యాప్తంగా బలోపేతం చేసినట్లు గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో ముందుండి పోరాడినట్లు పేర్కొన్నారు. అలాగే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి





ప్రముఖ నాయకులు సేవాదళ్ శిక్షణ స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు వచ్చారని తెలిపారు. సేవాదళ్ కేవలం రాజకీయ సంస్థ మాత్రమే కాకుండా, దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తుందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, రాజ్యాంగ పరిరక్షణకు సేవాదళ్ పాత్ర మరింత కీలకమైందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. “సమర్థ్” శిబిరం ద్వారా తెలంగాణలో సేవాదళ్‌ను మరింత బలోపేతం చేసి, భవిష్యత్తులో శక్తివంతమైన నాయకత్వాన్ని తయారు చేయడం లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా సేవాదళ్‌లో పనిచేస్తున్న వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు మల్రెడ్డి రామిరెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, పీసీసీ నాయకులు అఫ్సర్ యూసుఫ్, గోవిందరావు, ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ నేషనల్ కోఆర్డినేటర్లు, ఇన్‌చార్జీలు, వివిధ జిల్లాల అధ్యక్షులు, మండల మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరం సందర్భంగా దేశభక్తి గీతాలు, శారీరక వ్యాయామాలు, గ్రూప్ చర్చలు, నాయకత్వ శిక్షణ తరగతులు నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సేవాదళ్‌ను గ్రామ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఈ శిబిరం కీలకంగా మారనుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# గ్రామంలో సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు మంగళవారం పెద్ద కందుకూరు గ్రామంలోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు గ్రామంలో పరిశుద్ధ సమస్యలు పేర్కొపోయి ఉన్నాయని అన్నారు. గ్రామంలో మంచినీటి కొరత ఉందని ఫిల్టర్ను నిర్వహించడం లేదని అన్నారు పాలకవర్గం పట్టించుకోవడంలేదని అన్నారు నూతన పాలకవర్గం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న గ్రామంలో ఎలాంటి సమస్యలు తీరలేదని సౌకర్యాలు మెరుగుపడలేదని విమర్శించారు అనేకమంది గ్రామంలో అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు అవుతున్నారని అన్నారు గ్రామానికి 12 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనప్పటికీ వాటిని అర్హులకు ఇవ్వలేదని విమర్శించారు గ్రామంలో ఇంకా 50 మంది ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన పేదవాళ్లు ఉన్నారని వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు పాలకవర్గం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకోవడం లేదని విమర్శించారు గతంలో తమ సిపిఎం పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థి రెండుసార్లు



గ్రామంలో పాలన చేశారని ఆ సమయంలో ప్రతి సమస్యను నెరవేర్చాలని అన్నారు ఆ సమయంలో గ్రామంలో పండుగలు నిర్వహించిన సందర్భంలో ఎవరి నుండి ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదని అన్నారు కానీ ప్రస్తుత పాలకవర్గం గుడి నిర్మాణం పేరుతో భారీ ఎత్తున చందాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు ఎవరికి వారే చందా బుక్కులు ప్రింట్ చేయించుకొని తిరుగుతున్నారని ఆరోపించారు ఈ వ్యవహారంపై పాలకవర్గం వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు గ్రామంలో తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు భీమ గాని రాములు గౌడ్ కాల్నే స్వామి , కాల్నే వెంకటేష్ వార్డు సభ్యులు కాల్నే స్రవంతి రాజు , జాగిల్లా పురం వనజ వెంకటేష్, నీలం శ్రీనివాస్, జోగు శ్రీనివాస్ కాల్నే సిద్ధులు, జమ్మూ సిద్ధులు, కాల్నే స్వామి , గుర్రం రామచందర్ జమ్ము శంకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం





## కాంగ్రెస్ నేతల పిలుపు

## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన జరిగిన సమగ్ర శిక్షణ శిబిరంలో పలు కీలక నిర్ణయాలు

### గెలుపే లక్ష్యం.. కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో వ్యూహాత్మక నిర్ణయాలు

### నామినేట్ పోస్టుల్లో కాంగ్రెస్ సేవాదళ్‌కు తగిన గుర్తింపు

హనుమకొండ, ఏప్రిల్ 28: హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మంగళవారం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన నిర్వహించిన 'సమగ్ర శిక్షణ శిబిరం" కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు, రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని టీ–పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, సెక్రటరీ సచిన్ సావంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఎల్‌ఏ నియామకాలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, జిల్లా కమిటీల ఏర్పాటు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నాయకత్వం సూచించింది.

అదేవిధంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో కేడర్‌ను చైతన్యవంతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే విధంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని నాయకత్వం దిశానిర్దేశం చేసింది.

### కాంగ్రెస్ సేవాదళ్‌కు తగిన గుర్తింపు

పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పిస్తామని రాష్ట్ర నాయకత్వం హామీ ఇచ్చింది. రానున్న నామినేటెడ్ పోస్టులతో పాటు స్థానిక సంస్థలు, వివిధ ఎన్నికల్లో సేవాదళ్ నేతలకు ప్రాధాన్యతనిస్తూ అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేసింది. పార్టీ బలోపేతంలో సేవాదళ్ పాత్ర కీలకమని పేర్కొంటూ నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిసి అధ్యక్షులు మహమ్మద్ హయుబ్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, నాయకులు అశోక్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నలుమూలల నుండి వచ్చిన వివిధ జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సస్పెన్షన్ ఎత్తివేత బాధ్యతలు చేపట్టిన కడ్తాల్ హెచ్‌ఎం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఏప్రిల్ 28బీ నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపం కారణంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ ను గతంలో సస్పెండ్ చేశారు. విచారణ అనంతరం హెచ్‌ఎం ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకొని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఎత్తివేస్తూ సస్పెండ్ ను ఎత్తివేస్తూ ఉత్తీర్ణులు జారీ చేశారు. దీంతో వెంకటేశ్వర్ మంగళవారం పాఠశాలలో తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం రాము మామిడాల లింగయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 28: నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో ఎండా తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ గుర్రం రాము సూచించారు. మంగళవారం సోన్ మండల్ కడ్తాల్ గ్రామంలో నీ పెద్ద చెరువులో పనిచేస్తున్న కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని వారి దాహం తీర్చేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెన్నెల గ్రామ సర్పంచ్ గుర్రం రాము శ్రీనివాస్ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు

## పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 28బీ పెట్రోల్, డీజిల్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై సంబంధిత అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల వివరాలు, రోజువారీగా పెట్రోల్, డీజిల్ అమ్మకాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తప్పనిసరిగా వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్, మిగిలిన స్టాక్ వివరాలు డైలీ స్టాక్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎవరికి కూడా అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ ఇవ్వరాదన్నారు. పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా, నిల్వ చేయకూడదన్నారు. కృత్రిమ కొరత సృష్టించరాదని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా పై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. జిల్లా ప్రజల అవసరాల మేరకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్, ఏఎస్పీ లు అజ్మీరా సంకేత్ కుమార్, సాయి కిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మే 3 నాడు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### అకొండపేటలో ఉపాధి హామీ పనులను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

### ...డాకూర్ తిరుపతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 28: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్త చెరువుపక్కన అడవిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కార్ తీసుకొచ్చిన వి బి జి రామ్ జి చట్టం వలన ఉపాధి హామీ కూలీలుతీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. రోజుకు రెండుసార్లు ఫోటోలు అనడం వలన ఫోటోలు తీయడంలో ఆలస్యం కావడం నెట్వర్క్ కూడా కొన్నిచోట్ల లేకపోవడం వలన అదనపు సమయాన్ని కేటాయించవలసి వస్తుంది వెంటనే ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఉపాధి హామీ పనుల్లో నెలలు గడిచిన వేతనాలు రాకపోవడం వల్ల కూలీలు ఉపాధి సిబ్బంది సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు



ఉపాధి హామీ కూలీలకు, సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రోజుకు 800 రూపాయల కూలీ ,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, పనిముట్లు గడ్డపార, తట్ట, పారా కొనుగోలు చేసి ఇవ్వాలని ,మంచినీటి సౌకర్యం , టెంటు సౌకర్యం కల్పించాలని, వ్యవసాయ కూలీలు వడదెబ్బతో చనిపోతే ఆ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని ,కూలీలు చేయగలిగిన పనులను మాత్రమే చేయించాలని వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది.

3మే2026 నాడు నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధి హామీ కూలీలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లిడాకూర్ తిరుపతి సంఘంజిల్లా సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ లిదుర్గం పోశలింగు అకొండపేట గ్రామ ఉపాధి హామీ కూలీల సంఘం గ్రామ కన్వీనర్ కామేర శ్రీనివాస్ కో కన్వీనర్ దుర్గం హన్మంత్ మావురి కారి రాయపోశం, కామేర ప్రేమ్ సాగర్ ముస్కెమ్ దేవక్క, ముంజం లలిత, కొక్కరికార్ల లక్ష్మీ,జాడీ లక్ష్మిలి తదితర కూలీలు పాల్గొన్నారు.



## క్రికెట్ కిట్‌లను అందజేసిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల, మార్చి 28, (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ భవన్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో క్రికెట్ కిట్లను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి.ఈ సందర్భం గా చక్రపాణి మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలో 15 రోజుల పాటు నిర్వహించిన కెసిఆర్ కప్– 2026 క్రికెట్ టోర్నమెంట్ లో సిరిసిల్ల నుండి పాల్గొన్న 20 టీమ్‌లకు క్రికెట్ కిట్లను బహుకరించడం జరిగిందని అన్నారు. ఈరోజు యువతను క్రీడా రంగం లో ప్రోత్సహించాలనే ఒక మంచి ఉద్దేశం తో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ఆలోచనల మేరకు ప్రారంభించిన కెసిఆర్ కప్ 2026 రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో సిరిసిల్ల పట్టణం లోని మొత్తం 39 వార్డులకుగాను 20 టీములను ఏర్పాటుచేసి సిరిసిల్ల మున్సిపల్ స్థాయి పోటీలు నిర్వహించగా అందులో సిరిసిల్ల డాల్ఫిన్స్ కెసిఆర్ కప్ 2026 టోర్నమెంట్ కప్పును గెలుచుకోవడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో సిరిసిల్ల పురపాలక సంఘం నుండి ప్రాతినిధ్యం వహించిన 20 టీమ్ లకు క్రికెట్ కిట్లను గౌరవ బహుమతులుగా అందించడం జరిగిందని అన్నారు.అదే విధం గా రాబోయే కాలం లో ఇలాంటి మరిన్ని టోర్నమెంట్లు నిర్వహిస్తామని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించడం జరిగిందని ఆ విధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో క్రికెట్, కబడ్డీ ,వాలీబాల్ వంటి వివిధ రకాల టోర్నమెంట్లు కూడా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణ లో పెట్రోకార్, బ్లూ కోల్ట్ వాహనాల పాత్ర కీలకం

### పోలీస్ వాహనాల కోసం నూతనంగా నిర్మించిన షెడ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 28, (వాయిస్ టుడే); జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణ లో పోలీస్ వాహనాల పార్కింగ్, సంరక్షణ కోసం నూతనం గా నిర్మించిన షెడ్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి మంగళవారం రోజున ప్రారంభించారు. అనంతరం జిల్లా లోని పోలీస్ స్టేషన్ లకు కేటాయించిన పెట్రోకార్ వాహనాలను తనిఖీ చేసి వాహనాల నిర్వహణపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, జిల్లా లో ఏ ప్రాంతంలో నైనా నేర సమాచారం అందిన వెంటనే పోలీస్ బృందాలు బ్లూ కోల్ట్, పెట్రోకారు ద్వారా చేరుకొని క్షేత్ర స్థాయి లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రజలకు రక్షణ కల్పిస్తున్నా యన్నారు. ప్రజలకు తలెత్తుతున్న సమస్యలకు తక్షణమే స్పందించి సత్వర సేవలు అందించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ నుండి కేటాయించబడిన పెట్రోకార్ , బ్లూ కోల్ట్ వాహనాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక జాగ్రతలు తీసుకోవాలన్నారు. వాహనల డ్రైవర్లు వాహనాలను ఎప్పటి కప్పుడు కండిషన్ లో ఉండేలా చూసు కోవాలని అప్పుడే ఘటన స్థలానికి సకాలంలో చేరే అవకాశం ఉంటుంద న్నారు. అనంతరం అధికారులతో కలసి ఎస్పి వాహనాల షెడ్ ఆవరణ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సి.ఐ లు ఆర్.ఐ లు వాహనాల డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్‌ను కలిసిన బిజెపి నాయకులు సర్పంచులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 28: నిర్మల్ జిల్లా సోన్ మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ ను మంగళవారం మండల బిజెపి నాయకులు సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మార గంగారెడ్డి మాజీ ఎంపీపీ సరికెల గంగన్న బిజెపి నాయకులు డాక్టర్ నరేష్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రాజు హరీష్ రెడ్డి గంగాధర్ నరేష్ సంతోష్ పలు గ్రామాల సర్పంచులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 28: నిర్మల్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ భవేష్ మిశ్రాను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, ఈరోజు కలెక్టర్ కార్యాలయంలోని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు మల్లేష్ సమ్మయ్య, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## కరాటే విన్యాసం.. గిన్నిస్ పుస్తకంలో ప్రతిభ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఏప్రిల్ 28బీ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏప్రిల్ 26, 2026న నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా నుండి చిరంజీవి మాస్టర్ శిక్షణలో హర్షిత్, తన్వి శ్రేష్ఠ, శ్రీహాస్ కృపాల్, శైలజ, మణితేజ, శేషాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే వంశీ మాస్టర్ శిక్షణలో చరణ్ తేజ్, హాస్య, గాయత్రి, భువనేశ్వరి, ఆదిత్య కృష్ణ, జోయా, జోహా పాల్గొన్నారు. విద్యార్థులు సమిష్టిగా కరాటే విన్యాసాలు ప్రదర్శించి గిన్నిస్ బుక్ కార్యక్రమంలో తమ ప్రతిభను చాటుకున్నారు. నిర్మల్ జిల్లా ప్రాంతం క్రీడా రంగంలో మరో మైలురాయిని చేరుకుంది. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులను నిర్మల్ జిల్లా స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ అభినందించింది.



## చికిత్స పొందుతున్న కార్మికులను మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పరామర్శించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల....ఏప్రిల్ 28(వాయిస్ టుడే) శంకర్ పల్లి పట్టణంలోని నిన్న ఎన్ సి సి కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కార్మికులను మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పరామర్శించిన చేవెళ్ల ఎమ్మెల్యే శకాలే యాదయ్య . ఈ సందర్భంగా గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు మరియు ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకుంటూ, బాధితులకు కంపెనీ యాజమాన్యం తరఫున అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి కార్మికుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన పరిహారం అందేలా యాజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.

## పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా

**పెట్రోల్, డీజిల్ నిల్వలపై ప్రజలు ఆందోళన చెందవద్దు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం ఏప్రిల్ 28 ( వాయిస్ టుడే )బీ పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా వుందని, ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా, వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ లేదని, ఏ ఒక్కరూ భయపడాల్సిన పనిలేదని, ఎవరూ అపోహలు నమ్మి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## మధుసూదన్ ఆకస్మిక మృతికి నున్నా సంతాపం



ఖమ్మం, ఏప్రిల్ 28 (వాయిస్ టుడే )బీ సీనియర్ జర్నలిస్టు, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పీఆర్‌వో మారోజు మధుసూదన్ ఆకస్మిక మృతిపట్ల సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా మధు పనిచేసినప్పుడు ప్రజాసమస్యలను వెలికి తీయటంలో, వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం లో ప్రముఖ పాత్ర పోషించారని నున్నా గుర్తు చేశారు. మధుసూదన్ మృతితో ఒక నిబద్ధత కలిగిన పాత్రికేయుని కోల్పోయామని తెలిపారు. జర్నలిజం రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించింది. మధుసూదనరావు ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతిని నున్నా నాగేశ్వర్ రావు తన ప్రకటనలో తెలియజేశారు.

# జాబ్ మేళా నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దినకర



ఖమ్మం, ఏప్రిల్ 28( వాయిస్ టుడే): ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు. జాబ్ మేళా ద్వారా మొత్తం 3200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించి, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు. యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ చానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నందున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం చేయాలని, ప్రతి జిల్లాఅధికారి తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేదిక విశాలంగా ఉండి, వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని తెలిపారు. తాగునీరు, ఈవెంట్ కోఆర్డినేటర్లు, దిశా నిర్దేశక బోర్డులు, సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెగా జాబ్ మేళా వేదికలో హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఐటీ మౌళిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడా పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, ఞ= కోడ్ ద్వారా కంపెనీల వివరాలు, ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు. 80కి పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని, వారికి నగరంలో వసతి వంటి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూలి మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అభ్యర్థుల నమోదు, ఇంటర్వ్యూ ల నిర్వహణ, కంపెనీల సమన్వయం, యువత సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక తో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో అందుబాటులోకి పెట్రోల్, డీజిల్



ఖమ్మం, ఏప్రిల్, 28 (వాయిస్ టుడే)బీ గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

**ఎంపీ రవిచంద్ర కు పెట్రోలియం డీలర్ల కృతజ్ఞత**

పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యధావిధిగా వినియోగదారులకు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీపై ఛ సమీక్షించిన జిల్లా కలెక్టర్ దినకర

ఖమ్మం, ఏప్రిల్ 28 (వాయిస్ టుడే) : ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూలి ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎంఎన్ఆర్ఈజీఏ నిధులను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. బీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు.



## ఇద్దరు కొడుకులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

**తొర్రూరు పట్టణశివారులో దారుణఘటన**


తొర్రూరు, ఏప్రిల్ 28 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ శివారులోసోమవారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావలి (30)అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై, తన ఇద్దరు కొడుకులైన కిన్నెర విలాస్ (5) కిన్నెర వికేష్ (3)ఉరివేసి అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావళి మెకానిక్ పనిచేస్తూ జీవన కొనసాగించేవాడు. ఇటీవల కాలంలో అతను మద్యానికి బానిస అయ్యి తరచు తన భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. ఇటీవల కుటుంబంలో కలహాలు అధికం కావడంతో జీవితంపై అభివృద్ధి చెంది సోమవారం తన ఇద్దరు కొడుకులు తీసుకొని అమ్మాపురం గ్రామం నుండి తొర్రూరు పట్టణ శివారు వ్యవసాయ మార్కెట్ సమీపానికి వెళ్లి ఆ ప్రాంతంలోని చెట్ల మధ్యలో ఒక చెట్టుకు తన ఇద్దరు కొడుకులకు ఉరివేసి తాను కూడా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం పశువుల కాపరులు వీరిని గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే తొర్రూర్ సీఐ గణేష్, ఎస్సై ఉపేందర్ పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న కాలీఫ్లవర్ చేనులోని వేప చెట్టుకు ముగ్గురూ ఉరివేసుకున్నట్లు గుర్తించారు. పోలీసులు మృతదేహాలను కిందికి దించి పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమై ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు.

# ధైర్యంగా ఉండండి.. మీ జీవితం అమూల్యం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ఖమ్మం ఎయిర్టెల్ 28 (వాయిస్ టుడే): పరీక్షా ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి -- ఆందోళనకు తావు ఇవ్వవద్దు. ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ -- ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి - జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రామారావు.

పదవ తరగతి పరీక్షల ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో, ఖమ్మం జిల్లా విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా -- ఫలితాల కారణంగా ఎటువంటి ఆందోళన, నిరాశ, లేదా తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దు. విద్యార్థులకు ముఖ్య సూచనలు: పరీక్షా ఫలితాలు మీ జీవితాన్ని నిర్ణయించవు. ఫలితాలు కేవలం ఒక అంకె మాత్రమే; అవి మీ మొత్తం ప్రతిభను తెలియజేయవు. ఆశించిన ఫలితం రాకపోతే అది ఓటమి కాదు, ఒక పాఠం మాత్రమే. జీవితంలో విజయానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి; ఒక పరీక్ష మాత్రమే అంతిమం కాదు. మీలో ఉన్న నైపుణ్యాలు, పట్టుదల, కృషి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి.



ఒత్తిడిగా అనిపించినప్పుడు ఒంటరిగా ఉండకుండా, తల్లిదండ్రులు లేదా స్నేహితులతో మాట్లాడండి.

మీ ఆరోగ్యం అత్యంత విలువైనది; దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలోకి నెట్టకండి. తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు: పిల్లలపై అనవసర ఒత్తిడి చేయవద్దు; ప్రేమతో, సహనంతో మాట్లాడండి. ఫలితాల ఆధారంగా పిల్లలను మందలించడం లేదా ఇతరులతో పోల్చడం చేయవద్దు. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకొని, వారికి ధైర్యం చెప్పండి. ఒకవేళ ఫలితాలు అనుకూలంగా రాకపోతే, అది జీవితాంతం ప్రభావం చూపదని వారికి వివరించండి. పిల్లలు నిరాశలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే వారితో మాట్లాడి, అవసరమైతే నిపుణుల సహాయం పొందండి. పిల్లలకు భవిష్యత్తులో ఉన్న ఇతర అవకాశాల గురించి అవగాహన కల్పించండి.

అత్యవసర సహాయం -- తప్పనిసరిగా వినియోగించండి తీవ్రమైన ఆందోళన, నిరాశ, లేదా మనోవేదన అనిపించినప్పుడు వెంటనే

టెలి మానస్ సహాయవాణి -- 14416 కు కాల్ చేయండి.

ఈ సేవ ద్వారా నిపుణులైన మానసిక వైద్యులు ఉచితంగా సలహాలు అందిస్తారు.

**చివరి సందేశం:** మీ పట్టుదల, కష్టం, ఆత్మవిశ్వాసం మాత్రమే మీ విజయాన్ని నిర్మిస్తాయి.

# ఆయిల్ పామ్ సాగుతో రైతుకు భద్రత

# ధైర్యంగా పంట సాగు చేసి లాభాలు పొందాలి

### రైతులను మోసగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



తొర్రూరు, ఏప్రిల్ 28 వాయిస్ టుడే : ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులకు ఆర్థిక భద్రత లభిస్తుందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు.తొర్రూరు మండలం హరిపిరాల శివారులోని పామాయిల్ నర్సరీలో మంగళవారం ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఫామ్ ఆయిల్ సాగుపై ఆయిల్ ఫీడ్ జిల్లా ఇన్చార్జి సిహెచ్ దయాకర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి తో కలిసి జంగా రాఘవరెడ్డి మాట్లాడారు.పంట మార్పిడి లో భాగంగా ఆయిల్ ఫామ్ సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.23 వేలకు పైగా పెంచామని చెప్పారు. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2.72 లక్షల ఎకరాల్లో 73,696 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్నారు. రానున్న మూడేళ్లలో విస్తీర్ణం 10 లక్షల ఎకరాలకు చేరాలన్నారు. కంపెనీలు నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను రైతులకు అందిస్తున్నాయని తెలిపారు.

ఎకరా ఆయిల్పామ్ సాగుకు రూ.50 వేల వరకు మొక్కలు, డ్రిప్పు, పాండ్ నిర్వహణకు వివిధ రకాలుగా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. మూడేళ్లపాటు ఆయిల్పామ్ సాగు చేస్తే నాలుగో ఏడాది నుంచి ఆదాయం వస్తుందన్నారు. రైతులందరూ ఆయిల్పామ్ సాగుపై మరింత దృష్టి సారించాలన్నారు. రైతుల సందేహాల నివృత్తి కోసం.. ఆయిల్ ఫెడ్ పరిధిలో సలహా కేంద్రాలు సైతం ఏర్పాటు చేశామని తెలిపారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పామ్ ఆయిల్ సాగుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని, రైతులు లాభసాటి పంటలు వేసి ఆదాయం పొందాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొర్రూర్ లో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఎండి యాస్మిన్ పాషా, ఓపిడి ప్రవీణ్ రెడ్డి, శాస్త్రవేత్తలు సుహాసిని, అధికారులు మరియాన, ఏఎంసీ చైర్మన్ లు తిరుపతిరెడ్డి, లావుడియా మంజుల భాస్కర్, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్, హరిపిరాల సర్పంచ్ స్వాతి రాజు, దుబ్బ తండ సర్పంచ్ విజయ లుంబ, వివిధ గ్రామ సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు- లారీ ఢీ.. 15మందికి తీవ్ర గాయాలు

కొల్చారం: హైదరాబాద్ నుంచి బోధన్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదానికి గురైంది. మెదక్‌లోని కొల్చారం జాతీయ రహదారిపై ధాన్యం లారీని ఓవర్ టేక్ చేస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను మెదక్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



గట్టుప్పల్: మండలంలోని తెరట్పల్లి గ్రామంలో రైతు సేవా సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై కూర్చొని రైతులు ధర్నా చేశారు. తేమ, తరుగు పేరుతో క్వింటాకు 8 కిలోలు కోత విధిస్తున్నారని వాపోయారు. లారీలు రాక పోవడంతో మార్కెట్లో ధాన్యం ఉండిపోయాయని.. అకాల వర్షం పడితే రైతులు నష్ట పోతారని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. రైతులు మలిగ శ్రీశైలం, గౌరిగే సత్తయ్య, అచ్చిన శ్రీనివాస్, గిరి నరసింహ, బొట్ట శివ పాల్గొన్నారు.





# డివిజన్ల పర్యటనతో అభివృద్ధికి వేగం

### ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

### గత కాజీపేట, ప్రస్తుత కాజీపేట మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలిలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### 62వ డివిజన్‌లో రూ.1.64 కోట్ల ం అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాజీపేట,వాయిస్ టుడే: డివిజన్ పర్యటనల ద్వారా నూతన అభివృద్ధికి నాంది పలుకుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా పర్యటిస్తున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా సోమిడి బొడ్రాయి వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో రూ.50లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలనీలో ఉన్న సమస్యలను స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్న ఎమ్మెల్యే, ముఖ్యంగా అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నాయని గుర్తించారు. వెంటనే రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే శ్మశాన వాటికకు మౌలిక సదుపాయాల కల్పన,డ్రైనేజీ సమస్యల పరిష్కారాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తదుపరి రహమత్ నగర్‌లో రూ.1.14 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు,సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాజీపేట ఎఫ్‌సీఐ గోదాం ప్రహరీ పక్కన ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. వారానికి రెండు నుంచి మూడు డివిజన్లలో పర్యటించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. అభివృద్ధి పర్యటన అనంతరం ఆయా డివిజన్లలో బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నామని వెల్లడించారు. గతంలో ఉన్న కాజీపేట,ప్రస్తుత కాజీపేట మధ్య ఉన్న అభివృద్ధి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను గుర్తించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్,స్థానిక నాయకులు అంకుస్, రహమతుల్లా, ఎం.వి సమత రాజు,మాచర్ల జయకర్, భరత్ పాల్గొన్నారు.



## విద్యార్థుల నమోదుకై ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం

### ముందస్తు బడిబాట కార్యాచరణ

తొర్రూరు, ఏప్రిల్ 28 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం వినూత్న రీతిలో బడిబాట కార్యక్రమానికి స్వీకారం చుట్టారు.ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌళిక వసతులు, ఉన్నత విద్యార్హతలతో పాటుగా,అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయ శిక్షణ పొందిన, నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం,ఆంగ్లం మాధ్యమంలో సామర్థ్యాధార, కృత్యాధార, నైతిక విలువలతో కూడిన విద్యార్థి కేంద్రీకృత విద్యాబోధన,పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే పాఠశాల గ్రంథాలయం,శారీరక,మానసిక వికాసానికి దోహదపడే క్రీడా నైపుణ్యాన్ని పెంచే క్రీడాసామాగ్రితో ఆట పాటలలు మరియు లిట్రసీ పోటీల నిర్వహణ, సకాలంలో ఉచితంగా అందించే ఏకరూప దుస్తులు,సన్న బియ్యంతో కూడిన పౌష్టికవిలువ కలిగిన మధ్యాహ్న భోజనం పథకం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు,ఈ నూతన విద్యా సంవత్సరంలో అందించే ఎడ్యుకేషనల్ కిట్ లాంటి సదుపాయాలను హైలెట్ చేస్తూ,అందంగా ముద్రించిన కరపత్రాలతో, ర్యాలీతో పాటు ఇంటింటికి వెళ్లి మౌఖిక ప్రచారం చేయడం ఓ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి ఉపాధ్యాయులు సరిత, సునిత, సంధ్యారాణి ప్రవీణ్ కుమార్,శిరీష యమున,సతీష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు, తల్లిదండ్రులు,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియురాలిని పారతో కొట్టి చంపిన ప్రియుడు

బాన్సువాడ : నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళ (35)ను ఆమె ప్రియుడు పారతో కొట్టి చంపాడు. పొట్టిగుట్ట తండాకు చెందిన మహిళకు.. చందూర్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు సంతానం. పదేళ్ల క్రితం భర్త చనిపోయాడు. దీంతో అదే గ్రామానికి చెందిన లకావత్ ఆనంద్ (39)తో ఆమె కొన్నేళ్లుగా సహజీవనంలో ఉంది. ఇటీవల మనస్పర్థలు రావడంతో.. ఆమె అతడికి దూరంగా ఉంటోంది. దీంతో కోపం పెంచుకున్న అతడు.. ఆమెపై పారతో దాడి చేశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మహిళ కుటుంబసభ్యులు.. అతడిపై దాడి చేశారు. దీంతో అతడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కేసీఆర్.. కవిత వ్యాఖ్యలపై సమాధానమేంటి?: ఆది శ్రీనివాస్



హైదరాబాద్: రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేసిందే కాంగ్రెస్ పార్టీ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఆలోచన చేయడంతోపాటు, పంటలకు మద్దతు ధర చట్టాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో తరుగు పేరుతో రైతులను దోపిడీ చేశారని విమర్శించారు. ఏ రైతునూ కలవని కేసీఆర్‌కు తాము ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పిందెవరని నిలదీశారు. "సారు బయటకి రారు.. ఎవరినీ కలవరు.. అని స్వయంగా కేసీఆర్ కుమార్తె అన్నారు. రాష్ట్ర రైతులను పట్టించుకోని కేసీఆర్.. ఇతర రాష్ట్రాలకు వెళ్లి చెక్కులు ఇచ్చారని ఆమె చెప్పారు. ఆమె వ్యాఖ్యలపై సమాధానం చెప్పని కేసీఆర్.. కాంగ్రెస్‌ను తప్పు పడుతున్నారు. రైతుల కోసం గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏడాదికి రూ.2,800 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ ఇవాళ పంజాబ్‌ను అధిగమించింది. ఈ సీజన్‌లో కూడా 8వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నడుపుతోంది. మసిపూసి మారేడుకాయ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటు. ధాన్యానికి బోనస్‌గా రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.3 వేల కోట్లు వేశాం. వరికి బోనస్ ఇవ్వాలనే ఆలోచన కేసీఆర్‌కు ఎప్పుడైనా వచ్చిందా? కేసీఆర్ ఒక్క రైతుబంధు అమలు చేసి అన్ని పథకాలు నిలిపివేశారు. పంట నష్ట పరిహారం, వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ ఆపేశారు. ఈ ప్రభుత్వం రైతు భరోసాతోపాటు గతంలోని పథకాలను అమలు చేస్తోంది. బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయిందో.. పోస్టుమార్టం చేసుకోవట్లేదు. ఆ పార్టీ నేతలు అహంకార ధోరణిలో ఇంకా ప్రజలనే తప్పుపడుతున్నారు" అని ఆది శ్రీనివాస్ విమర్శించారు.



## జిల్లాల్లో సాగు చేస్తున్న పంటలు, స్థితిగతులపై చర్చ

ఆదిలాబాద్ కలెక్టరేట్ : ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశం మంగళవారం ఆదిలాబాద్ లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరయ్యారు. గతేడాది చేపట్టిన విస్తరణ, 2026-2027 సంవత్సరానికి గాను వానాకాలం, యాసంగిలో చేపట్టనున్న కార్యక్రమాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఆయా జిల్లాల వ్యవసాయాధికారులు మాట్లాడుతూ జిల్లాల్లోని వాతావరణ పరిస్థితులు, సాగవుతున్న పంటలు, శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. గతేడాది నిర్వహించిన సమావేశం సిఫారసులపై కార్యాచరణ నివేదికను కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. బి.రాంప్రసాద్, ఉత్తర తెలంగాణ మండలాల్లో గతేడాది చేపట్టిన వివిధ విస్తరణ కార్యక్రమాల గురించి ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. రాంగోపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కొత్త వరి, సోయా వంగడాల విడుదల చేశారు. ఈ సమావేశంలో ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డా. ఎం, బాల్ రాజ్, విస్తరణ సంచాలకులు డా. యాకాద్రి, వ్యవసాయ మిషనరేట్ ప్రతినిధి అనిత, ఉత్తర వ్యవసాయ విస్తరణ సలహా మండలి సభ్యుడు కె. నరసింహ నాయుడు, తెలంగాణ జిల్లాల వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**

RNI No: TGTEL/25/A2049 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం 29 ఏప్రిల్ 2026

# గ్రీన్ హిల్స్ రహదారిలో ట్రాఫిక్ తీవ్ర సమస్యలు

## - సిగ్నల్ వ్యవస్థ పునరుద్ధరణకు వాహనదారుల డిమాండ్



కూకట్‌పల్లి: ఏప్రిల్ 28(వాయిస్ టుడే)బీ కూకట్‌పల్లి రంగదాముని చెరువు నుండి గ్రీన్ హిల్స్ రహదారి వైపు వస్తున్న వాహనాలు పెట్రోల్ బంకు వద్ద యూటర్న్ తీసుకోవడం వలన ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. అధిక సంఖ్యలో వాహనాలు ఒకేసారి యూటర్న్ తీసుకునే ప్రయత్నంలో రహదారి మొత్తం నిలిచిపోయే పరిస్థితి ఏర్పడి, వాహనదారులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. అదేవిధంగా కైత్లాపూర్ వంతెన మీదుగా వచ్చే వాహనాలు కూడా అక్కడ ఉన్న యూటర్న్ కారణంగా భారీగా నిలిచిపోతున్నాయి. రద్దీ సమయంలో వాహనదారులు అటు ఇటు చూసుకుంటూ జాగ్రత్తగా వాహనాలను తిప్పుకోవాల్సి రావడం వల్ల ట్రాఫిక్ మరింత మందగిస్తుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు ఉదయం వేళల్లో తమ గమ్యస్థానాలకు ఆలస్యంగా చేరుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మనకు గమనించగలిగినట్లుగా అల్లాపూర్ విష్ణుమార్గ్ కూడలి, అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ రహదారి కూడలి, కాకతీయ హిల్స్, జూబ్లీహిల్స్ రహదారి వంటి ప్రాంతాల్లో సిగ్నల్ వ్యవస్థ సక్రమంగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు పెద్దగా కనిపించడంలేదని వాహనదారులు పేర్కొంటున్నారు. అదే విధంగా గ్రీన్ హిల్స్ రహదారిలో ఇప్పటికే ఏర్పాటు చేసిన రెండు కూడళ్లలోని సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించి అమలులోకి తీసుకువస్తే ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో అనేక బహుళ అంతస్తుల గృహ సముదాయాలు నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో వాహనాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి కుటుంబంలో రెండు లేదా మూడు వాహనాలు ఉండటం సాధారణమైపోయిన పరిస్థితిలో, ఈ రహదారిపై రద్దీ మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

కూకట్‌పల్లి, బాలానగర్, అల్వాల్, ఈసీఐఎల్, చర్లపల్లి, మేడ్చల్ వంటి ప్రాంతాల నుండి హైటెక్ సిటీ వైపు వెళ్లే వాహనాలకు ఈ రహదారి ప్రధాన మార్గంగా ఉండటంతో ట్రాఫిక్ ఒత్తిడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి గ్రీన్ హిల్స్ రహదారిలో ఉన్న రెండు కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని వాహనదారులు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్ల పరిష్కారంపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### - కేపీహెచ్ బి బస్టాండ్ వద్ద పాలాభిషేకం

కూకట్ పల్లి : ఏప్రిల్ 28 (వాయిస్ టుడే): ప్రతి పేదవాడి ఆకాంక్షను నెరవేర్చేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల 32 ప్రధాన డిమాండ్లను ఏకకాలంలో అంగీకరించి సమ్మె విరమింప చేసినందుకు కృతజ్ఞతగా మంగళవారం కేపీహెచ్బీ కాలనీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, సమ్మె సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కేవలం రెండు రోజుల్లోనే పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.



## కుత్బుల్లాపూర్‌లోని స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం

కుత్బుల్లాపూర్: సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జ్యోతి మిల్క్ ఎదురుగా ఉన్న ఓ స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపు చేస్తున్నారు. ఈ గోదాంలో రసాయనాలతో కూడిన డ్రమ్ములను నిల్వ ఉంచినట్లు సమాచారం.

## వేసవిలో మజ్జిగే ఉత్తమ ఆరోగ్య పానీయం

### - న్యాయవాదులకు మజ్జిగ పంపిణీ
### - తెలంగాణ లాయర్స్ ఫోరం అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్




హైదరాబాద్, ఏప్రిల్ 28(వాయిస్ టుడే): దేశవ్యాప్తంగా తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో సంప్రదాయ పానీయం అయిన మజ్జిగ వేసవిలో అత్యుత్తమ ఆరోగ్యకర పానీయం అని తెలంగాణ లాయర్స్ ఫోరం అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మనోరంజన్ కాంప్లెక్స్‌లోని స్పెషల్ కోర్టు బార్ అసోసియేషన్ హాలులో తెలంగాణ అడ్వకేట్ వెల్ఫేర్ ఫోరం ప్రధాన కార్యదర్శి పి. చక్రధర్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచడంలో, డీహైడ్రేషన్‌ను నివారించడంలో మజ్జిగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇది సహజ ఓఆర్‌ఎస్‌లా పనిచేసి వడదెబ్బ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని చెప్పారు. అలాగే జీర్ణక్రియకు మేలు చేయడంలో మజ్జిగలోని లాక్టిక్ యాసిడ్ బ్యాక్టీరియా ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఎసిడిటీ, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో మజ్జిగ ఉపయోగకరమని, వేసవిలో సాధారణంగా వచ్చే వైరల్ మరియు జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా ఇది దోహదపడుతుందని తెలిపారు. పొటాషియం సమృద్ధిగా ఉండటంతో హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తూ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుందని వివరించారు. లాక్టోస్ అసహనం ఉన్నవారు, కఫ సమస్యలతో బాధపడుతున్నవారు, కిడ్నీ రాళ్లు ఉన్నవారు మజ్జిగను పరిమితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారని ఆయన తెలిపారు. తక్కువ ఖర్చుతో సులభంగా లభించే మజ్జిగను వేసవిలో ప్రజలు తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రాజెక్టు చైర్మన్ నేతి పవన్ కుమార్, గద్దమీది రఘురామ్, బండ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

### - 5,000 మందికిపైగా భక్తుల సందడి
### ఆధ్యాత్మిక ఉత్సాహం



కూకట్‌పల్లి: ఏప్రిల్ 28(వాయిస్ టుడే)బీ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో హిందూ ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆకర్షణీయంగా జరిగింది. బాలానగర్ జై శ్రీరామ్ జాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మహాసభకు దాదాపు 5,000 మంది హిందూ సోదరులు, సోదరీమణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాలానగర్ వేదికపై ఈ స్థాయిలో హిందూ బంధువులందరూ ఒకే చోట చేరడం విశేషంగా నిలిచింది. ఈ సమ్మేళనం ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది. రంగురంగుల సాంస్కృతిక కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకోగా, సామూహికంగా నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమానికి భక్తి మాధుర్యం చేకూర్చింది. పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు సభలో ఉన్నవారిని ఆలోచింపజేస్తూ భక్తి మార్గంలో నడిచేలా ప్రేరేపించాయి. అలాగే అఖిల భారత గో సేవ ఫౌండేషన్‌కు చెందిన శ్రీ బాలకృష్ణ గురుస్వామి గోసంరక్షణ ప్రాముఖ్యతపై ఇచ్చిన సందేశం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించింది. తెలంగాణ ప్రాంత నిర్వాహకులు కాచం రమేష్ సమాజంలో ఐక్యత, సేవాభావం అవసరాన్ని వివరించగా, సామాజిక కార్యకర్త రుక్మిదేవి మహిళల పాత్ర, సమాజ నిర్మాణంలో వారి బాధ్యతలను స్పష్టంగా వివరించారు. మొత్తంగా ఈ హిందూ సమ్మేళనం బాలానగర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు హిందూ సమాజ ఐక్యతకు బలమైన వేదికగా నిలిచింది.

## గణపతి ఎర్లీ లెర్నింగ్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం




వరంగల్ ( వాయిస్ టుడే) ఏప్రిల్ 28 : గ్రేటర్ వరంగల్ నగరం లోని దేశాయిపేట్ బ్యాంకుకాలనీ లో గల గణపతి ఎర్లీ లెర్నింగ్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో ఎంతో ముచ్చట గా కనిపిస్తూ, ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్కూల్‌లో చిన్న పిల్లలకు ఆటల ద్వారా విద్య బోధించడంతో పాటు అక్షరాలు, సంఖ్యలు మరియు మంచి అలవాట్లను నేర్పిస్తు పిల్లలలో సృజనాత్మకత మరియు సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అలాగే పిల్లల సంరక్షణ పరిశుభ్రత విషయంలో కూడా స్కూల్ యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ అనూష తెలిపారు. అలాగే పిల్లలను ప్రేమతో, ఆప్యాయంగా చూసుకుంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమలో క్లాస్ టీచర్లు భావనా, శ్రావణి, ఆసియా, నవ్య మరియు ఇతర సిబ్బంది కూడా పిల్లలను ఎంతో ఓపికగా చూసుకుంటూ విద్యను బోధిస్తున్నారు. స్కూల్‌లో అన్ని పండుగలను ఆనందంగా జరుపుకుంటూ, పిల్లల కోసం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని యాజమాన్యం వెల్లడించింది. తమ పిల్లలను ఈ స్కూల్‌లో చేర్పించిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, నిశ్చింతగా తమ పనులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు...

## మే 9న పాస్‌పోర్ట్ మెగా మేళా

### హైదరాబాద్ ఆర్పీవో స్నేహజ



హైదరాబాద్: వేసవి సెలవుల్లో విహార యాత్రలు, పైచదువులకు విదేశాలకు వెళ్లేందుకు విద్యార్థులు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో పాస్‌పోర్ట్ అపాయింట్‌మెంట్లకు భారీగా డిమాండ్ ఏర్పడింది. దీనిని పరిగణనలోకి తీసుకొని మే 9న ప్రత్యేక పాస్‌పోర్ట్ మేళా నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం వెల్లడించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 5 పాస్‌పోర్ట్ కేంద్రాల్లో 4 వేల అపాయింట్‌మెంట్లు (స్లాట్లు) విడుదల చేసినట్లు ఆర్పీవో జె.స్నేహజ తెలిపారు. ఇందులో ఎక్కువగా హైదరాబాద్ పరిధిలోని రాయదుర్గం, ఎంజీబీఎస్, బేగంపేట పాస్‌పోర్ట్ సేవాకేంద్రాల్లో 3,100.. నిజామాబాద్, కరీంనగర్ పీఎస్‌కేల్లో 900 అపాయింట్‌మెంట్లు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్నవారు సైతం ఈ మేళాలో భాగస్వామ్యం అయ్యేందుకు అపాయింట్‌మెంట్లను రీషెడ్యూల్ చేసుకోవచ్చన్నారు.

### సందేహాల నివృత్తికి సంప్రదించాల్సిన ఈ-మెయిల్ ఇదే..

పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియకు సంబంధించి ఎదురయ్యే సందేహాల నివృత్తి, సమస్యల పరిష్కారానికి దరఖాస్తుదారులు rpo.hyderabad@cpo.gov.inలో సంప్రదించాలని సూచించారు. గతంలో ఉన్న ఈ-మెయిల్ ఐడీ సేవలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం 040-27715115, 27715333 నంబర్లకు సంప్రదించవచ్చని చెప్పారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ.11.4 కోట్ల డ్రగ్స్ పట్టివేత



హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. 11.4 కిలోల క్రిస్టల్‌మెత్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.11.4 కోట్లు ఉంటుందని తెలిపారు. రైల్వేస్టేషన్‌లో డీఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ట్రాలీ బ్యాగులతో అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు మహిళలను ఆపి తనిఖీలు చేపట్టారు. వారి బ్యాగుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. దీంతో ఇద్దరిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు.

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో..

శంషాబాద్ విమానాశ్రయంలో కూడా భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఎయిర్ ఆసియా విమానంలో బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద 6.15 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.2.15 కోట్లు ఉంటుందని తెలిపారు. 16 సీల్డ్ ప్యాకెట్లలో దీనిని తెస్తుండగా తనిఖీలు చేపట్టి అధికారులు పట్టుకున్నారు.

## శంకర్‌పల్లిలో క్రేన్ ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం



శంకర్‌పల్లి: హైదరాబాద్‌లోని శివారులోని శంకర్‌పల్లి మండలంలో రెండు క్రేన్లు కుప్పకూలిన ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు మృతుల కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ అంగీకరించింది. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపింది. బాధితులకు పరిహారం గురించి ఎన్‌సీసీ ప్రతినిధులతో ఎమ్మెల్యే కాలే యాదయ్య చర్చించారు.

మహాలింగాపురం గ్రామ పరిధిలో ఎన్‌సీసీ సంస్థ పైవంతెనలు, రైలు ప్లాట్‌ఫాంలు, రైళ్లలో ఉపయోగించే ఐరన్ షీట్లను తయారు చేస్తోంది. వాటిని క్రేన్ల ద్వారా వాహనాల్లో లోడు చేసి పంపిస్తోంది. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం భారీగా ఈదురు గాలులు, వర్షం కురుస్తుండటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు మొత్తం 17 మంది షెడ్డులోకి వెళ్లారు. ఈదురు గాలులకు అక్కడే ఉన్న క్రేన్లు ఒకదానికొకటి ఢీకొని షెడ్డు మీద కుప్పకూలాయి. దీంతో లోపల ఉన్న కార్మికులు షెడ్డులో ఇరుక్కుపోయి హాహాకారాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కార్మికులను బయటకు తీసి శంకర్‌పల్లి, చేవెళ్ల ఆసుపత్రులకు తరలించారు. ఇందులో ముగ్గురు మార్గంమధ్యలోనే చనిపోగా.. మరో ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందారు. గాయపడిన 12 మంది చికిత్స పొందుతున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**